భారత దేశంలో ప్రభుత్వ రుణాలు... సేకరణ

కేంద్ర ప్రభుత్వ రుణం 1990-91లో రూ. 3,14,558 కోట్ల నుంచి 2007-08లో రూ. 27,44,442 కోట్లకు పెరిగింది. ఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వం తన పాత్ర తగ్గించుకొన్నప్పటికీ ఇటీవల కాలంలో ప్రభుత్వ వ్యయంలో గణనీయమైన పెరుగుదల సంభవించింది. పెరుగుతున్న వ్యయానికి సరిపోయే విధంగా పన్నుల ద్వారా రాబడి పెంచుకోవడానికి పరిమితులు ఉన్నాయి. ప్రజల సామర్థ్యానికి తగ్గట్లుగా వాస్తవ పన్ను చేరినట్లయితే, అదనపు వనరుల సమీకరణకు పన్నులపై ఆధారపడటం సమంజసం కాదు. వనరుల సమీకరణకు వివిధ రుణ సేకరణ మార్గాలు అవలంభించడం ప్రభుత్వానికి పెద్ద కష్టం కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణం 2007-08 నాటికి రూ. 38,49,116 కోట్లకు పెరిగింది.

కేంద్ర ప్రభుత్వ రుణాలను 3 కేటగిరీలుగా విభజించవచ్చు.

1. అంతర్గత రుణం
2. బహిర్గత రుణం
3. ఇతర రుణాలు

అంతర్గత రుణం:

ఈ రుణంలో 1) ప్రస్తుత మార్కెట్ రుణాలు 2) బాండ్లు 3) ట్రెజరీ బిల్లులు 4) ప్రత్యేక ఫ్లోటింగ్, ఇతర రుణాలు 5) రిజర్వ్ బ్యాంకుకు జారీ చేసే ప్రత్యేక సెక్యూరిటీలు 6) వేస్ అండ్ మీన్స్ రుణాలు 7) చిన్న మొత్తాల పొదుపు 8) ప్రావిడెంట్ ఫండ్
9) రిజర్వ్ నిధి, డిపాజిట్లు కలిసి ఉంటాయి.

మార్కెట్ రుణాలు:

ఈ రుణాలను బహిరంగ మార్కెట్లో సెక్యూరిటీల అమ్మకం ద్వారా కేంద్ర ప్రభుత్వం సమీకరిస్తుంది. వీటి కాల పరిమితి 12 నెలలు లేదా అంతకు మించి ఉంటుంది. మార్కెట్ రుణాలు, బాండ్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం 1990-91లో రూ. 1,39,407 కోట్లు సమీకరించగా 2007-08 బడ్జెట్‌లో వీటి విలువ రూ. 15,63,482 కోట్లకు పెరిగింది.

ట్రెజరీ బిల్లులు:

రెవెన్యూ, వ్యయం మధ్య ఖాళీ భర్తీ చేయడానికి ప్రభుత్వానికి స్వల్ప కాల నిధులుగా ట్రెజరీ బిల్లులు ఉపయోగపడతాయి. వీటి మెచ్యూరిటీ కాలం 91 లేదా 182 లేదా 364 రోజులు. ట్రెజరీ బిల్లులను రిజర్వ్ బ్యాంక్, రాష్ట్ర ప్రభుత్వాలు, వాణిజ్య బ్యాంకులకు ప్రభుత్వం జారీ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ట్రెజరీ బిల్లుల ద్వారా 1990-91లో రూ. 8031 కోట్లు సేకరించగా 2007-08లో ఈ మొత్తం రూ. 96,284 కోట్లకు పెరిగింది.

వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌లు:

భారత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు నుంచి స్వల్పకాల వ్యయ అవసరాల నిమిత్తం వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు పొందుతుంది. 1990-91లో రిజర్వ్ బ్యాంకు నుంచి పొందిన మొత్తం ఈ రూపేణా రూ.14,597 కోట్లు కాగా 2007-08లో రూ. 1,20,485 కోట్లకు పెరిగింది.

చిన్న మొత్తాల పొదుపు:

ఇటీవల కాలంలో చిన్న మొత్తాల పొదుపులో గణనీయమైన పెరుగుదల సంభవించింది. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య ఆదాయాల పెరుగుదలతో పాటు ప్రభుత్వం అనేక ప్రోత్సాహక పథకాలు ప్రవేశపెట్టడం వల్ల చిన్న మొత్తాల పొదుపు పెరుగుదల సాధ్యమైంది. కేంద్ర ప్రభుత్వం చిన్న మొత్తాల పొదుపును తన వ్యయ అవసరాల కోసం సమీకరిస్తుంది. 1970- 71లో ఈ రూపేణా సేకరించిన రుణం రూ. 2,209 కోట్లు కాగా 2007-08 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ. 5,33,739 కోట్లకు పెరిగింది.

ప్రావిడెంట్ ఫండ్:

ప్రావిడెంట్ ఫండ్‌ను రెండు కేటగిరీలుగా విభజించవచ్చు.
అవి 1) రాష్ట్ర ప్రావిడెంట్ ఫండ్ 2) పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్.

1950-51లో స్టేట్ ప్రావిడెంట్ ఫండ్‌ను రూ. 95 కోట్ల మొత్తంతో ప్రారంభించారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం 1968 ప్రకారం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌ను సామాన్య ప్రజల లబ్ధి కోసం ప్రారంభించారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లోని డిపాజిట్లు 15 ఏళ్ల తర్వాత తిరిగి చెల్లిస్తారు. ఈ డిపాజిట్ మొత్తం నుంచి రుణాలు తీసుకోవడానికి అనుమతిస్తారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వద్దనున్న Outstanding 1990-91లో రూ. 11,670 కోట్లు కాగా 2007-08లో రూ. 76,262 కోట్లకు పెరిగింది.

రిజర్వ్ నిధులు, డిపాజిట్లు:

వీటిని రెండు కేటగిరీలుగా విభజించవచ్చు.

1) వడ్డీతో కూడుకొన్నవి 2) వడ్డీ లేనివి

వీటిలో రైల్వే డిపార్ట్‌మెంట్‌లో రిజర్వ్ నిధులు, పోస్ట్ అండ్ టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్‌లోని రిజర్వ్ నిధులు, లోకల్ ఫండ్, డిపార్ట్‌మెంటల్, జ్యుడీషియల్, సివిల్ డిపాజిట్లు కలిసి ఉంటాయి.

విదేశీ రుణం: అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థి కాభివృద్ధి తొలి దశలో విదేశీ సహాయం అవసరం అవుతుంది. ఆర్థికాభివృద్ధిలో భాగంగా వివిధ ఉత్పాదక రంగాలపై హెచ్చు స్థాయిలో పెట్టుబడులు, మూల.

దన పరికరాలు, యంత్రాల కొను గోలు కోసం, చెల్లింపుల శేషంలోని లోటును తొలగించుకోవడానికి విదేశీ సహాయం అవసరం. కేంద్ర ప్రభుత్వ విదేశీ రుణం 1990-91లో రూ. 31,525 కోట్ల నుంచి 2007-08లో రూ. 1,11,245 కోట్లకు పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాల రుణసేకరణ:

పెరుగుతున్న వ్యయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వం మాదిరే రుణాలు సమీకరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాల రుణ మార్గాలను 4 కేటగిరీలుగా విభజించవచ్చు. అవి 1. అంతర్గత రుణం 2. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు, అడ్వాన్సులు 3. ప్రావిడెంట్ ఫండ్ 4. జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి ప్రత్యేక సెక్యూరిటీలు జారీ చేయడం.

రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణంలో పెరుగుదల ఎక్కువగా ఉన్నట్లు పట్టిక-1 ద్వారా తెలుస్తోంది. 1971లో రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణం రూ. 8749 కోట్లు కాగా 2007-08లో ఈ మొత్తం రూ. 11,04,674 కోట్లకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ రుణ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన రుణాలు, అడ్వాన్సులు ఎక్కువగా ఉంటా యి. 1971లో రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన రుణాలు, అడ్వాన్స్‌ల వాటా 73 శాతం కాగా 2007-08 బడ్జెట్‌లో సుమారు 40 శాతం వరకు ఉంది.

ప్రభుత్వ రుణ సేకరణ - ప్రయోజనాలు

1. ఎటువంటి ప్రతిఫలం ఇవ్వలేని మూలధన వ్య యం నిరుప యోగంగా ఉంటుంది. పన్నుల సేకరణ ద్వారా ఇలాంటి వ్యయం కోసం పన్ను రేట్లను పెంచాల్సి ఉంటుంది. తరచుగా వనరుల సమీ కరణలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అధిక పన్ను రేట్లు ఆర్థికాభివృద్ధికి ప్రతికూలంగా పరిణమించవచ్చు. కాబట్టి ఇతర రుణ మార్గాల ద్వారా రుణసేకరణ శ్రేయస్కరం.

2. తిరోగమన ఆర్థిక వ్యవస్థలో, సార్థక డిమాండ్ లోపించినపుడు ప్రభుత్వం లోటు బడ్జెట్ విధానం ద్వారా సమష్టి డిమాండ్ పెంపునకు ప్రయత్నిస్తోంది. తమ బడ్జెట్‌లో లోటును భర్తీ చేసుకోవడానికి ప్రభు త్వాలు తరచుగా వివిధ మార్గాల్లో రుణసేకరణకు ప్రయత్నిస్తాయి. స్థూల ఆర్థిక స్థిరీకరణ సాధన దిశగా ప్రభుత్వ రుణసేకరణ సత్ఫలి తాలనిస్తుంది.

3. యుద్ధాలు అత్యవసర వ్యయాలను ప్రభుత్వం రుణాల సేకరణ ద్వారానే తీర్చుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఆర్థిక, రాజకీయ, నైతిక విలువల దృష్ట్యా ఇది సమంజసం. స్వాతంత్ర్యానం తరం మన దేశం లో యుద్ధ వ్యయం రుణ-జీడీపీ నిష్పత్తిలో కొద్ది పాత్రనే కలిగి ఉంది.

4. రాబడి నుంచే ప్రభుత్వం రక్షణ, లా అండ్ ఆర్డర్, సాధారణ పరిపాలనపై వ్యయం చేయాల్సి ఉంటుంది. మానవాభివృద్ధి కోసం చేసే వ్యయం ఆర్థిక వ్యవస్థపై అనుకూల ప్రభావాన్ని చూపిస్తుంది కాబట్టి వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం రుణాలను సేకరించాలి. విద్య, ఆరోగ్య రంగాలపై వ్యయం చేయడం వల్ల మానవ వనరుల నాణ్యత పెరిగి ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

చైనా అంతర్గత రుణ సమస్య:

నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ 'బడ్జెటరీ వర్క్ కమిటీ' గణాంకాల ప్రకారం 2004 చివరి నాటికి చైనా జాతీయ రుణం 2.96 ట్రిలియన్ యువాన్ (370 బిలియ న్‌ల అమెరికా డాలర్లు)కు చేరుకుంది. ఈ మొత్తంలో స్వదేశీ రుణం 2.88ట్రిలియన్ యువాన్. చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం మొత్తం రుణం 2005లో 3.26 ట్రిలియన్ యువా న్‌లకు పెరిగింది. జాతీయకోశ విధానం, ద్రవ్య విధానం అమలులో ఏర్పడే అగాధాన్ని భర్తీ చేయడానికి రుణాన్ని చైనా సాధనంగా ఉపయోగించుకుంటోంది.

1990వ దశకం మధ్య వరకు చైనా ప్రభుత్వ ఆధీనంలోని బ్యాంకు లు ప్రభుత్వ ఆర్థిక విధానాల కు అవసరమైన నిధులు కేటాయించేవి. ఆర్థిక రంగంలో 1955లో చైనా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఈ సంస్కరణలు ప్రభుత్వ బాండ్ల స్వదేశీ మార్కెట్ అభివృద్ధికి ఎంతో చేయూతనిచ్చాయి. బాండ్ మార్కెట్‌ను రెండు కేటగిరీలుగా విభజించ వచ్చు. అవి 1. ప్రభుత్వ బాండ్లు 2. కార్పొరేట్ బాండ్లు. ఏప్రిల్ 28, 2003న కేంద్ర బ్యాంకుపై పర్యవేక్షణ కోసం చైనా బ్యాంకింగ్ రెగ్యు లేటరీ కమిషన్ ఏర్పాటు చేసింది, చైనా కేంద్ర బ్యాంకు స్థూల ఆర్థిక వ్యవస్థ, కరెన్సీ విధానంపై దృష్టి నిలిపేలా, బ్యాంకుపై పర్యవేక్షణ సమర్థంగా ఉండేలా చూడటానికి రెగ్యులేటరీ కమిషన్ లాంటి సంస్క రణలను చైనా ప్రవేశపెట్టింది. బ్యాంకులపై పర్యవేక్షణ, అసెట్ యాజ మాన్య కంపెనీలు, ట్రస్ట్, పెట్టుబడి కంపెనీలు అదే విధంగా డిపాజిట్లు వసూలు చేసే ఫైనాన్స్ సంస్థలపై నియంత్రణను ఈ కమిషన్ చేపడు తుంది.

వాణిజ్య బ్యాంకులతో పాటు ప్రత్యేకంగా దీర్ఘ కాల అభివృద్ధి, పర పతి బ్యాంకు, ఎగుమతి దిగుమతి బ్యాంక్, వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులను చైనా ఏర్పాటు చేసింది. కొంత మూలధనాన్ని బాండ్లు, స్టాక్ ఇష్యూల ద్వారా సేకరించడానికి చైనా చిన్న బ్యాంకులను అను మతించింది.

చైనా రుణంలో ఎక్కువ భాగం స్థానికంగా భౌతిక అవస్థాపన సౌక

పట్టిక: 1 రాష్ట్ర ప్రభుత్వాల రుణ స్థితి

(కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన అడ్వాన్స్‌లు మినహా)

	మార్చి చివరి నాటికి out standing మొత్తం			
	1990-91	2000-01	2005-06	2007-08 బడ్జెట్ అంచనా (రూ.లు కోట్లలో)
ఎ) మార్కెట్ రుణాలు, బాండ్లు	15712	86829	250639	291332
బి) ఆర్‌బిఐ వద్ద నుంచి వేస్, మీన్స్ అడ్వాన్సులు	1050	6559	-743	-603
సి) ప్రావిడెంట్ ఫండ్	16861	93629	142349	165632
డి) బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి రుణాలు	2513	29213	68127	81334
ఇ) ఎస్ఎస్ఎస్ఫకు జారీ చేసే ప్రత్యేక సెక్యూరిటీలు	-	59022	310158	422503
ఎఫ్) రిజర్వ్ నిధులు, డిపాజిట్లు	18498	82910	132102	144476
మొత్తం	54634	358162	902632	1104674

ఆధారం: Public Finance statistics, ministry of finance p.100

ర్యాలపై వెచ్చించింది. గత రెండు దశాబ్దాలుగా సంస్కరణల యుగం లో సాంఘిక అవస్థాపన నిర్లక్ష్యానికి గురైంది. అధికారికంగా చైనా ప్రభుత్వ మొత్తం ద్రవ్యలోటు జీడీపీలో 55 శాతంగా ఉంది. ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం చైనా ప్రభుత్వ మొత్తం రుణం జీడీపీలో 100 శాతానికి చేరుకుంది.